# తప్పెవరిది?

పరమేశ్వరం యీ ఊళ్లో నాలుగు రోజుల నుంచీ ఉంటూ కూడా నన్ను కలుసుకోలేదన్న విషయం జ్ఞాపకం వచ్చినపుడల్లా మనస్సు కలవరపడుతుంది. ఎప్పుడీ ఊరు వచ్చినా ముందుగా జాబు వ్రాసేవాడు. ఇక తిరిగి అతనావూరు వదిలేదాకా యిద్దరం కలసే తిరిగేవాళ్లం. నేను తప్ప పరమానికి చెప్పుకోదగ్గవాళ్ళూ లేరు. పరమం యీసారి నన్నెందుకు కలుసుకోకుండా వెళ్ళాడు? ఇదీ నన్ను పీడించే సమస్య...

చూడటానికి స్వల్పమయిన కారణాలే కాలక్రమేణా యిటుక వరుసల్లా పేరుకొని కోటగోడల్లా నిలబడి బాంధవ్యాలను మరుగు పరుస్తాయంటారు. పరమేశ్వరం యీనాడు చూచాయగా నయినా తనరాక నాకు తెలియబర్చ లేదంటే...యిది ఒకనాటితో కలిగిన పరిణామం అయివుండదు, ఎంత తరచి చూసినా పరమం మనస్సు కష్టపెడే పనులు నేనేం చేశానో తోచడంలేదు. ఈ విషయాలే ఆలోచిస్తూ ఒకనాడు మా గోవర్ధనం యింటికి వెళ్లాను. గోవర్ధనం లోపల స్నానం చేస్తున్నట్టున్నాడు...చిన్నమ్మాయి వచ్చి 'కూర్చోండి బాబాయ్...' అంటూ డ్రాయింగ్ రూములోకి తీసికెళ్లింది. ఏమీ తోచక అటుయిటు చూస్తున్న నాదృష్టి పుస్తకాల షెల్ఫుమీద పడింది. పుస్తకాలంటే చెవికోసుకునే నామనస్సు ఊరకలేస్తుంటే ఒక బైండు పుస్తకం యివతలికి లాగాను. అప్పుడే జారిపండిదొక కవరు అది చింపి ఉన్నది. దస్తూరీ పరమేశ్వరుని దవడంతో ఆ జాబు చదవాలనిపించింది. నాదికాని జాబు చదవడానికి మనస్సు యిష్టపడక పోయినా...చదవకుండా ఉండలేకపోయాను. ఆ జాబు చదువుతున్న కొద్దీ నాకాళ్లకింద భూమి విచ్చిపోతున్నట్టయింది. మనస్సు వికలమయిపోయింది.

మకాం: విజయనగరం.

"ఒరే గోవూ...

నువ్వు నిజంగా గోవులాంటివాడివేరా... అందుకే నామనస్సంతా విడమర్చి నీకు ఇప్పుడు రాస్తున్నాను. అక్కడ ఉన్న నాలుగురోజులూ నువ్వు నన్నెన్నో ప్రశ్నలడిగావు అప్పుడు సమాధానం చెప్పలేదు. యిప్పుడు రాస్తున్నాను...మానావమానాలకి స్నేహం అతీతమంటావు నువ్వు. కాని ఆ స్నేహం ఆధారంగా అవమానంచేస్తే ఎలా భరించడం? రఘు ఎంతవాడు కాకపోతే నా గురించి సుశీలకి అలా ఉత్తరం రాస్తాడు. "నేనొక పనికిమాలిన వాడినట. కొత్త ఉద్యోగం రాగానే కళ్లు నెత్తికొచ్చాయట. పట్టుదల పౌరుషం అంతగాలేని వాడినట. పాపం వెళ్లనీ కట్టుకుంటూ 'చూడు బావా రఘు ఎలా రాశాడో' అంటూ సుశీల ఆ జాబు నాకు చూపడం మూలాన్ని యీనాడయినా వాడి నిజ స్వరూపం పూర్తిగా తెలిసింది. ఏదో పినతండ్రికొడుకు కదా అని అభిమానం తప్ప వాడికీ నాకూ సంబంధం ఏమిటీ... చివరికి నన్ను పెళ్ళిచేసుకునే దానికంటె సుశీల ఏదో నుయ్యో...గొయ్యో ...చూసుకోడవం మేలుట...చూశావా

'ఏ భావరి'

ఇక వాడిమొహం ఎందుకుచూస్తాను?"

ఇలా చదువుతున్న కొద్దీ నాకు మతిభ్రమించినట్లయింది. నేనెన్నడూ సుశీలకి ఒక్కసారయినా జాబురాయలేదే? సుశీల పరమానికి నిశ్చయింపబడినప్పుడు మొదట సంతోషించింది నేనేగదా...ఒకవిధంగా దానికి ప్రోత్సాహమిచ్చింది నేనేగదా... ఇదెక్కడి విపరీతం...నేను సుశీలకి... అందులో పరమాన్ని తిడుతూ జాబు రాయడమూ ......

'ఈజాబు నీకు పంపుదామనుకుంటున్నాను' అన్న గోవర్ధనంమాటలు విని తలెత్తి చూశాను...తన జాబు చదివినందుకు ఏమనుకున్నాడో అని సిగ్గుపడ్డాను. కానిస్వచ్ఛంగా, ఆదరణగావస్తున్న కంఠాన్ని వినగానే మనస్సుకొస్త తేలికపడింది...


'నిజంగా యిందులో నాకేమి తెలియదురా గోవూ' అన్నాను ప్రాథేయపూరకంగా...

'ఆమాత్రం నాకు తెలియదూ...అసలు వాడికి సుశీల సంబంధం కుదిర్చిందినువ్వే కదరా...మూడుసార్లు మూడోపార్టు ఫోగొట్టుకున్న ఆ సగం యింటర్మీడియటుగాడికి నాపిల్లనివ్వనన్న సుశీలతల్లిని నువ్వేగా ఒప్పించావు...కాని వాడు స్పష్టంగా నువ్వేరాశావని రాస్తున్నాడు...ఏమనుకోవాలో తెలియడంలేదు. మనం ఒకసారి విజయనగరం వెడదాం...ఏమంటావ్' అన్నాడుగోవు...నేను సరేనని తలూపాను.

* * *

'జాబయినా రాయకుండా వచ్చేశావ్... ఏమిటిసంగతులు' అని గోవర్ధనాన్ని పలుకరించే పరమేశ్వరం నేనున్నట్టే వ్యవహరించడంలేదు. 'నువ్వురాశినజాబు మనవాడికంటపడింది...వీడు తనకేమీ తెలియదంటున్నాడురా' అని గోవర్ధనం అంటుంటే పరమం నాకేసి అసహ్యంగా చూశాడు.

'స్పష్టంగా తనురాశినజాబు ఉండగానే యింత నాటకమా...సుశీ...సుశీ' అని కేకేశాడు. సుశీలవచ్చింది...నాతోచాలా



NAS-56



కలకత్తా ఆంధ్ర సంఘంవారు ప్రదర్శించిన "గుమాస్తా" నాటకంలో పాల్గొన్నవారు: డి. జి. శర్మ, జి. భాస్కర్, జానకమ్మ
పి. కామేశ్వరరావు, కె. వి. కృష్ణమూర్తి, యమ్. యస్. చక్రవర్తి.

# "తప్పెవరిది"

ముఖావంగా ఉంది

'ఏదీ...అజాబు?'

'ఇంకా ఎందుకూ.. రుజువులూ... సాక్ష్యాలూ చూపి నమ్మించాలా బావా?'


## కావలెను

కేరళ గవర్నరుగారి కుటుంబమున్న తిరువేంద్రం, రాజ్ భవనములో నెలకు రు. 200-300 జీతముతోను రు. 45/ ల కరువు బత్తెముతోను, సూపరింటెండెంటుగా పనిచేయుటకు 30 సం॥లకు తక్కువలేని వయస్సుగల ఒక పట్టభద్రుడు కావలెను. అభ్యర్థికి తెలుగుతోడుగా హిందీ లేక మళయాళము చక్కగా తెలిసియుండవలెను. యోగ్యతలు, అనుభవము, కుటుంబ వివరముల తోను, యోగ్యతాపత్రముల నకళ్లతోను కేరళ గవర్నరుగారి సెక్రటరీగారికి దరఖాస్తు చేయవలెను.

Secratary.
to the Governor of Kerala,
Trivandrum.


అన్న సుశీల మాటలు శూలాల్లాగా గుండెలో గుచ్చుకున్నాయి. సుశీల లోపలికి వెళ్ళి తెచ్చిందాజాబు... ఆదుర్దాగా అందుకొని చూశాను. అరటావు సైజులో ఒక వైపు పూర్తిగా రాయబడిన అజాబు స్పష్టంగా తనదస్తూరీయే...క్రింద తన సంతకము...లేదు అయినా అది తన దస్తూరీయే...సందేహం లేదు...గోవు మొహం నల్లబడింది. అందరూ నావంక అదోలా చూశారు. ఇది యింద్రజాలమా...మహేంద్రజాలమా...ఇదేదో సైన్సు నవలలో ఘట్టంలా ఉంది.. జాబుని చూస్తూ అలా ఉండిపోయాను. ఇంతలో మెరుపులా జ్ఞాపకం వచ్చింది అసలు సంగతి. అవును... నేను రాసిందే.. కాని యిక్కడికెలా వచ్చింది?...యింకేముంది.. బహుశా నేననుకున్నంతా అయి ఉంటుంది. ఇక నాకు నవ్వు ఆగలేదు. నానవ్వు చూసి అంతా జాలిగా నాకు పిచ్చెంక్కిందనుకొని కాబోలు చూస్తున్నారు. నేను కాసేప్పటికి తేరుకొని, సుశీల తమ్ముడు మధూని కేకేశాను. మధు వచ్చాడు.. 'ఒరే మధూ... క్రిందటిసారి నేను వచ్చినపుడు నీకు ఏమని చెప్పానురా' అని అడిగాను.

'మీ పేరున ఏమయినా జాబులువస్తే మీరిచ్చిన ఎడ్రసుకి తిరిగి పంపమన్నారు' అన్నాడు నసుగుతూ.

'మరి ఏమయినా వచ్చాయా?' అన్నాను నవ్వుతూ.

'ఆ...ఒక పొడుగు పాటి కవరువచ్చింది. ఎక్కడో పెట్టి మరిచి పోయాను పోయిన కాగితాలు పోగా, మిగిలిన కాగితాలతో ఆ కవరు నిన్ననే దొరికింది. అంటూ లోపలికి వెళ్ళి ఒక కవరు తెచ్చియిచ్చాడు. నేను ఆ కవరందుకొని యీజాబు అందులో క్రమంగా అమర్చి యిక చదువుకోండని యిచ్చేశాను సుశీలకి. ఇంకేముంది.. మిగిలినది నవ్వుల సందడే.

'ఎన్నడో నేను పత్రికకు పంపిన కథ విజయనగరం పాత ఎడ్రెసుకి క్షేమంగా తిరిగి వచ్చింది. అందులో యీ జాబు ఉన్న కాగితం ఎలాగో విడి సుశీలకి యింట్లో దొరికింది అదీ రాద్ధాంతం కథలో సుశీ ఊరుకున్నా మా సుశీ ఊరుకోలేదు? అని వివరించి చెప్పాను.

ఈనాటికీ సుశీల దెప్పుతూనే ఉంటుంది "కథలూ రాయడం మానెయ్యి బాబూ" అని ఇంతకీ అసలు 'తప్పెవరిది?' అన్న సమస్య మాత్రం అలాగే ఉండిపోయింది. ★